క్లుప్తంగా

గోశాల ప్రారంభం



గోపూజ చేస్తున్న గణేష్ గురూజీ

శ్రీకాకుళం కల్చరల్: బలగ నాగావళి తీరాన ఉన్న బాలాత్రిపుర కాలభైరవ పీఠం దేవాలయం ఆవరణలో బుధవారం గోశాల ప్రారంభించారు. పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

25 నుంచి వేసవి శిక్షణ శిబిరం

శ్రీకాకుళం కల్చరల్: కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న ఆరోహి స్కూల్ ఆఫ్ మ్యూజిక్‌లో ఈ నెల 25 నుంచి ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు పెంకి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. నాగేశ్వరరావు సంగీతం, భాస్కరభట్ల శ్రీరామశర్మ వ్యక్తిత్వ వికాసం తరగతులు చెబుతారని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు జరిగే శిక్షణ పాల్గొనవచ్చని తెలిపారు.

సేవలతోనే గుర్తింపు



సత్కారం అందుకున్న రమణమూర్తి

గార: విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలపాలన్న ఆశయాలతో నిబద్ధత గల పనిచేసిన ఉపాధ్యాయుడు రఘుపాత్రుని వెంకటరమణ మూర్తి అని హెచ్ఎం ముద్దాడ గౌరీశంకర్ అన్నారు. సతివాడ జెడ్పీ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు వెంకటరమణ పదవీ విరమణ పురస్కరించుకుని బుధవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాళ్ల నారాయణమూర్తి, ఎంపీటీసీ పొదిలాపు శ్రీరాములు, కొయ్యాన నాగభూషణం, ఉపాధ్యాయులు పి.సుధాకర్, డీవీఎస్ ప్రసాద్, బి.జనార్దనరావు, జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..



నేతింటి నీలమప్పడును పరామర్శిస్తున్న గొర్లె కిరణ్‌కుమార్, నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలో పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ బుధవారం పరామర్శించారు. పొన్నాడ గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ పంచాయతీ రాజ్ వింగ్ జిల్లా అధ్యక్షుడు నేతింటి నీలమప్పడు ఇటీవల కంటికి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆయనను కిరణ్‌కుమార్ పరామర్శించారు. తోటపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బిల్లాడ రామారావు గుండె శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ కుటుంబాన్ని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సనపల నారాయణరావు, పార్టీ మండల అధ్యక్షుడు బోర సాయిరాంరెడ్డి, సర్పంచ్ యమున, ఎంపీటీసీ సభ్యుడు రాజారావు, మాజీ సర్పంచ్ తిరుపతిరావు ఉన్నారు.

ఘనంగా విజయదుర్గ ఆలయ ప్రతిష్ఠాపనోత్సవం



ప్రతిష్ఠాపన పూజలు చేస్తున్న అర్చక బృందం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నానుబాలవీధిలో విజయదుర్గా అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. అర్చకులు ఆరవెల్లి సూర్యనారాయణ మాట్లాడుతూ అమ్మవారి గర్భాలయం, యాగశాల నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే శాసన సభ్యులు గొండు శంకర్, విద్యాసార పీఠం నిర్వాహకులు వెమకోటి సూర్యనారాయణశర్మ, ఫణికుమార్‌శర్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రైస్తవ సేవా సంఘం ఏర్పాటు



క్రైస్తవ సేవకుల సంఘం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం పంచాయతీ పరిధి యాతపేట సమీపంలోని ఫెలోషిప్ విత్ జీసస్ చర్చిలో క్రైస్తవ సేవకుల సంఘం ఏర్పాటు చేసినట్లు పాస్టర్ ఫెలోషిప్ చైర్మన్ డీఎస్‌పీఎస్ కుమార్ బుధవారం చెప్పారు. గౌరవ అధ్యక్షుడిగా రాజేశ్వరరావు, అధ్యక్షుడిగా సువార్త రాజు, ఉపాధ్యక్షుడిగా శ్యామ్యూల్‌ను ఎంపిక చేశామన్నారు. పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఫలితాలు 'పది'లం

పదో తరగతి ఫలితాల్లో శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల విద్యార్థులు సత్తా చాటారు. అద్భుత ఫలితాలతో శభాష్ అనిపించారు. ముఖ్యంగా బాలికలు అత్యుత్తమ మార్కులు సాధించారు. ఎప్పట్లాగే ఈ ఏడాది కూడా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హవా కనబరిచారు. ప్రైవేటుకు దీటుగా ఫలితాలు సాధించి స్ఫూర్తిగా నిలిచారు.

- సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు
- బాలికల హవా

ఎచ్చెర్ల నియోజకవర్గం





గొంటి జితేంద్ర (590) నక్క షర్మిల (588) అక్కరోదు విష్ణు వర్ధన్ (583)

ఎచ్చెర్ల క్యాంపస్:

ఎచ్చెర్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించారు. 20 పాఠశాలల నుంచి విద్యార్థులు పరీక్షలకు ఎస్ఎంపురం ఏపీ గురుకులం నుంచి 73 మంది విద్యార్థులకు 70 మంది, ముద్దాడ ఉన్నత పాఠశాల నుంచి 55 మందికి 51 మంది, పొన్నాడ కేజీబీవీ నుంచి 37 మందికి 34 మంది, బొంతలకోడూరు ఉన్నత పాఠశాల నుంచి 50 మందికి 46 మంది, దుప్పలవలస బాలుర అంబేడ్కర్ గురుకులం నుంచి 69 మందికి 60 మందికి, ఎచ్చెర్ల అంబేడ్కర్ గురుకులం బాలికల పాఠశాల నుంచి 77 మందికి 66 మంది, ధర్మవరం ఉన్నత పాఠశాల నుంచి 31 మందికి 25 మంది, కేశవరావుపేట ఉన్నత పాఠశాల నుంచి 69 మందికి 56 మంది, పొన్నాడ ఉన్నత పాఠశాల నుంచి 39 మందికి 31 మంది, ఫరీదుపేట ఉన్నత పాఠశాల నుంచి 23 మందికి 18 మంది, ఎచ్చెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 70 మందికి 47 మంది, అల్లినగరం ఉన్నత పాఠశాల నుంచి 97 మందికి 62 మంది, చిలకపాలెం ఉన్నత పాఠశాల నుంచి 21 మందికి 14 మంది, కుప్పిలి మోడల్ స్కూల్ నుంచి 90 మందికి 51 మంది, సంతసీతారాం పురం ఉన్నత పాఠశాల నుంచి 26 మందికి 14 మంది, కొత్తపేట ఉన్నత పాఠశాల నుంచి 60 మందికి 30 మంది, కొయ్యాం ఉన్నత పాఠశాల నుంచి 100 మందికి 50 మంది, బుడగుట్లపాలెం ఉన్నత పాఠశాల నుంచి 34 మందికి 12 మంది, డి.మత్స్యలేశం ఉన్నత పాఠశాల నుంచి 45 మందికి 15 మంది, కుప్పిలి ఉన్నత పాఠశాల నుంచి 51 మందికి నలుగురు పాసయ్యారు. ఎస్ఎంపురం ఏపీ గురుకుల పాఠశాలకు చెందిన గొంటి జితేంద్ర 590 మార్కులు సాధించాడు. ముద్దాడ హైస్కూల్ విద్యార్థి నక్క షర్మిల 588 మార్కులు సాధించింది. పొన్నాడ కేజీబీవీ విద్యార్థులు సత్తాచాటారు. పైడి కీర్తిక 585, తంగి రాధిక 569, తంగి నవ్యవశ్రీ 564 మార్కులు సాధించారు. ఎచ్చెర్ల కేశవరెడ్డి పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులతో సత్తాచాటారు. బి.మౌనిక 594, హిమసిరి 594, జి.వంశీకృష్ణ 591 మార్కులతో ఉత్తీర్ణ సాధించారు. 75 మంది విద్యార్థులు 500 పైబడి మార్కులతో పాసయ్యారు.




గొర్లె ఝాన్సీ (590) లంక దీపిక (588)

రణస్థలం: మండలంలోని ఆదర్శ పాఠశాలతోపాటు హైస్కూల్, కేజీబీవీలోని పదో తరగతి ఫలితాల్లో రాణించారు. ఆదర్శ పాఠశాలలోని గొర్లె ఝాన్సీ 590 మార్కులు, లంక దీపిక 588, కరిమజ్జి శృతికీర్తి 580=, ముద్దాడ స్వర్ణరితిక 580 మార్కులతో పాసయ్యారు. లంకపేట కేజీబీవీలోని సూరాడ దివ్య 560 మార్కులు సాధించారు. పైడిభీమవరం హైస్కూల్ విద్యార్థిని షేక్ రిజ్వాన 572, లంకపేట హైస్కూల్ విద్యార్థిని ఎస్.హేమని 569, కోష్ట విద్యార్థిని కె.జీవిత 568 మార్కులు సాధించారు. వీరికి ఎంఈఓలు త్రినాధరావు, బి.లావణ్య, ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, హెచ్ఎంలు అభినందనలు తెలిపారు.



రౌతు హరిత (592)

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని బుడతవలస గ్రామానికి చెందిన రౌతు హరిత 592 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. లావేరు విద్యార్థిని ఐ.జాహ్నవి 579 మార్కులు, రాయినింగారిపేట ఎం.మానస 569 మార్కులు సాధించారు. గుంటుకుపేట విద్యార్థిని కె.కుసుమశ్రీ 578, బొంతుపేట విద్యార్థిని కె.లిఖిత 570, మురపాక విద్యార్థిని ఎం.భార్గవి, బి.సుజాత 554 మార్కులతో పాసయ్యారు. అదపాక విద్యార్థిని బి.తులసి 570, గుర్రాలపాలెం విద్యార్థిని పి.అనురాధ 545 మార్కులు సాధించారు. బెజ్జిపురం విద్యార్థిని పి.ధనలక్ష్మి 550 మార్కులు సాధించింది. బుడుమూరు విద్యార్థిని బి.రమ్య 537 మార్కులతో పాసయ్యారు. కేశవరాయునిపాలెం విద్యార్థి తేజేశ్వరరావు 541 మార్కులు, కొత్తకుంకాం విద్యార్థి డి.అభి 516 మార్కులు సాధించారు. లావేరు విద్యార్థిని కె.జ్యోత్స్న 563 మార్కులతో పాసయ్యారు. మురపాక విద్యార్థి ఐ.రోహణ్ 584 మార్కులు సాధించారు. మండలంలోని 13 పాఠశాలల్లో 706 మంది విద్యార్థులకు 548 మంది ఉత్తీర్ణతను సాధించారు.

జి.సిగడాం: పదో తరగతి పరీక్షల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ పాఠశాలలో 98 మంది విద్యార్థులకు 93 మంది (95 శాతం) ఉత్తీర్ణత సాధించారు. సువ్వాడ పూర్ణిమ 590, కింతలి శ్రీలాస్య 579, కల్లూరి చాతుర్య 577 మార్కులతో పాసయ్యారు. జి.సిగడాం జెడ్పీహెచ్ఎస్‌లో 130 మందికి 72 (56 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. బొంతల గిరిజ 577, ముడిల దివ్యశ్రీ 572, కె.శ్రీరామ్ 564 మార్కులు సాధించారు. కేజీబీవీలో 45 మందికి 36 మంది (80 శాతం), డీఆర్ వలస జెడ్పీహెచ్ఎస్‌లో 106 మందికి 56 మంది (53 శాతం), బాతువ జెడ్పీహెచ్ఎస్‌లో 32 మందికి 19మంది (59శాతం), సంతవురిటి జెడ్పీహెచ్ఎస్‌లో 55 మందికి 42 మంది (76 శాతం), ఎందువలో 42 మందికి 34 మంది (81 శాతం), దేవరవలసలో 61 మందికి 44 మంది (72 శాతం) ఉత్తర్ణీత సాధించారు. వీరికి ఎంఈఓలు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.



జి.సిగడాం మోడల్ స్కూల్ విద్యార్థిని సువ్వాడ పూర్ణిమ (590)ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ అన్నా శామ్యేల్ లెంక

శ్రీకాకుళం నియోజకవర్గంలో..

శ్రీకాకుళం రూరల్ : మండల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తాచాటారు. సింగుపురం కేజీబీవీలో 35 మందికి గాను 31 మంది ఉత్తీర్ణత సాధించారు. యరబాటి జాన్సీ 564 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ లలిత తెలిపారు. శాస్త్రులపేటలోని ఎంజేపీఏపీ బీసీ వెల్ఫేర్ స్కూల్లో 72 మందికి గాను 67 మంది పాసయ్యారు. జెడ్పీ హైస్కూళ్లకు సంబంధించి కిల్లిపాలెంలో 85 శాతం, పెదగనగళ్లవానిపేటలో 85 శాతం, పాత్రునివలసలో 55 శాతం, పెదపాడులో 67శాతం, రాగోలులో 89 శాతం, పెదపాడులో ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ అంబేద్కర్ గురుకులంలో 97శాతం, ఇప్పిలిలో 79 శాతం, వప్పంగిలో 79 శాతం, ఎస్.ఎస్.వలసలో 67 శాతం ఉత్తీర్ణత సాధించారు. సింగుపురంలో 65 శాతం ఉత్తీర్ణత సాధించగా, వై.వర్షిణి 584 మార్కులు సాధించారు.

గార: మండల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో 74.6 శాతం ఉత్తీర్ణత సాధించారు. 11 ప్రభుత్వ పాఠశాలల్లో 747 మందికి గాను 557 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈవో ఎస్.రామకృష్ణ తెలిపారు. వమరవల్లి గురుకుల పాఠశాల విద్యార్థిని డి.ఉమ 590 మార్కులు సాధించింది.

శ్రీకాకుళం పాతబస్టాండ్: బీసీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ పరిధిలో 79.07 శాతం ఫలితాలు సాధించినట్లు శ్రీకాకుళం డివిజన్-1 సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి జి.చంద్రమౌళి తెలిపారు. 129 మందికి గాను అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. శ్రీకాకుళం బీసీ బాలుర వసతిగృహం, ఆమదాలవలస విద్యార్థులు శతశాతం ఫలితాలు సాధించారు. కింతలి వసతిగృహం విద్యార్థి కె.విష్ణు 564, ఆమదాలవలస హాస్టల్ విద్యార్థి కె.దిలీప్ 563 మార్కులు సాధించడం పట్ల డీబీసీడబ్ల్యూఓ అనురాధ, వార్డెన్లు ఆనందం వ్యక్తం చేశారు.



సింగుపురం కేజీబీవీ విద్యార్థినికి మిఠాయి తినిపిస్తున్న దృశ్యం

ఉగ్రదాడి హేయమైన చర్య



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కొవ్వొత్తులతో ర్యాలీగా వెళ్తు ఎయిమ్ నాయకులు



రణస్థలం: కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈశ్వరరావు, అధికారులు

శ్రీకాకుళం అర్బన్: ఉగ్రదాడిని ఖండిస్తూ వైఎస్సార్ కూడలి వద్ద బుధవారం బీజేపీ శ్రేణులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పైడి వేణుగోపాలం, పూడి తిరుపతిరావు, అట్టాడ రవిబాబ్జి, శవ్వాన ఉమామహేశ్వరి, మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): జమ్మూకాశ్మీర్లో అమాయకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి హేయమైన చర్య అని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఉగ్రదాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అంబేడ్కర్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తైక్వాండో శ్రీనుఅన్నారు. బుధవారం ఏడు రోడ్ల కూడలి నుంచి సూర్య మహల్ జంక్షన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కంట వేణు, ఎయిమ్ నాయకులు యజ్జల గురుమూర్తి,పురుషోత్తం, రాంబాబు, పెయ్యల చంటి, భూషణ్, అబ్బాస్, కొత్తూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం అర్బన్: ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు, మాజీ సైనికులు

శ్రీకాకుళం అర్బన్: ఉగ్రకాల్పులు దురదృష్టకరమని డీసీసీ అధ్యక్షుడు అంబటి కృష్ణారావు అన్నారు. ఇందిరా విజ్ఞానభవన్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు.

రణస్థలం: ఉగ్రవాదుల దాడిలో మరణించిన కుటుంబాలకు సంఘీభావంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎస్.ఈశ్వరరావు ఆధ్వర్యంలో రామతీర్థం కూడలి నుండి పాత పెట్రోల్ బంకు వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు, అధికారులు, కుటమి నాయకులు పాల్గొన్నారు.

సిరిమానోత్సవ ఏర్పాట్లపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో వెంకటేశ్వరరావు

శ్రీకాకుళం పాతబస్టాండ్: పాత శ్రీకాకుళంలో మే 6 నుంచి జూన్ 10వ తేదీ వరకు జరగనున్న శ్రీశ్రీశ్రీ గ్రామదేవతల సిరిమాను ఉత్సవానికి సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి పండగలను విజయవంతం చేయాలన్నారు. సిరిమాను ఉత్సవం కమిటీ అధ్యక్షులు డి.పి.దేవ్ మాట్లాడుతూ పదేళ్ల తర్వాత పండగలు జరుగుతున్నాయని చెప్పారు. పాత శ్రీకాకుళంలోని ముత్యాలమ్మ, నక్కవీధిలోని నూకాలమ్మ, సంతోషి మాత జంక్షన్‌లోని దుర్గమ్మ, మావూరువీధిలోని పెద్దమ్మ తల్లి, కొత్తపేటలోని సన్నాల పోలమ్మ అమ్మవార్లకు 36 రోజుల పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయని చెప్పారు. సిరిమాను ఊరేగింపు సుమారు రెండున్నర కిలోమీటర్లకు పైగా సాగుతుందన్నారు. సమావేశంలో కేఆర్‌సీ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, తహశీల్దార్ గణపతిరావు, ఉత్సవ ప్రతినిధులు డి.పి.దేవ్, ఎల్.రామలింగేశ్వర స్వామి, మావూరు శేఖర్, నక్క శంకరరావు, కల్లేపల్లి సోంబాబు, కర్రి రంగాజి దేవ్, దేశెల్ల గోవింద మల్లిబాబు, ముప్పన శ్రీనివాస రావు, గుంటముక్కల పాపారావు, మింద్రాన రమేష్, అదపాక రాంబాబు, దాసరి తిరుమలరావు, సన్యాసి, సాధు గణేష్, గెంజి తాతారావు, గంగు పెద్దరమణ, ఆదినారాయణ, అశ్వనీకుమార్, నక్క రవికుమార్, లోకనాథం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


నర్సింగరావు సేవలు చిరస్మరణీయం



మాజీ ఎమ్మెల్సీ గొండు నర్సింగరావుకు నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, రైతులు

గార: రైతుల పక్షపాతిగా మన్ననలు పొందిన మాజీ ఎమ్మెల్సీ గొండు నర్సింగరావు సేవలు చిరస్మరణీయమని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. శ్రీకూర్మం జంక్షన్‌లో బుధవారం నర్సింగరావు వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సమితి ప్రెసిడెంట్‌గా, ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో రైతుల సాగునీటి కష్టాలు తీర్చేందుకు అహర్నిశలు కృషి చేశారన్నారు. ఆధ్యాత్మికతంగా మంచి మార్గాలను ఎంచుకోవాలని ఎప్పుడూ సూచించే వారన్నారు. ముందుగా కుటుంబ సభ్యులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు నర్సింగరావు, గొండు వాసుదేవరావులు అంపోలు గ్రామంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పొదిలాపు సింహాచలం, పీస గోపి, గొండు జయరాం, చల్ల శ్రీనివాసరావు, అంబటి చక్రధరరావు, పీస శ్రీహరిరావు, గోరు అనిత, కొయ్యాన నాగభూషణం, ముంజేటి కృష్ణమూర్తి, మార్పు దుర్గాపృథ్వీరాజ్, మళ్ల నారాయణమూర్తి, గొలివి వెంకటరమణమూర్తి, రుప్ప శ్రీనివాసరావు, ముద్దాడ గోవిందరావు, పొదిలాపు రామజోగి, టి.అప్పలరాజు, వమరవల్లి ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యవత్రాలు



సత్యవ్రతాల్లో పాల్గొన్న భక్తులు

జి.సిగడాం: మండలంలోని చెట్టుపొదిలాం గ్రామంలో గల షిరిడీ సాయి బాబా ఆలయ వార్షికోత్సవంలో భాగంగా బుధవారం సత్యవ్రతాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు భూపతి అర్జున్ కుమార్, రమాదేవి, భక్తులు పాల్గొన్నారు.

ఆంగ్ల భాషా నైపుణ్యాలు తప్పనిసరి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు

శ్రీకాకుళం అర్బన్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాషలో నైపుణ్యం తప్పనిసరిగా కలిగి ఉండాలని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.సూర్యచంద్రరావు అన్నారు. కళాశాలలో బుధవారం ఆంగ్ల భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల భాషతో ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకడమిక్ కో-ఆర్డినేటర్ సీహెచ్ కృష్ణారావు, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ ఎస్.పద్మావతి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.ఆదిలక్ష్మి, ఎన్.చిన్నారావు, కె.మౌనిక, కనకదుర్గ, కరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

పదిలో సత్తాచాటారు



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ గుండ అమ్మడు

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని సింగుపురంలో క్రాంతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తాచాటారు. 31 మంది హాజరు కాగా శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఎస్.మోహన్‌రావు 580, ఎ.దీపిక 578, కె.కిరణ్‌కుమార్ 571 మార్కులతో ప్రతిభ కనబరిచారు. 17 మంది 500 మార్కులకు పైగా ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ గుండ అమ్మడు అభినందించారు.

ఫలితాలు అదుర్స్





యు.హరిణి వి.నిఖిలశ్రీ వి.జ్యోత్స్న

శ్రీకాకుళం అర్బన్: పదో తరగతి ఫలితాలలో నగరంలోని వికాస్ స్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. యు.హరిణి (595), వి.నిఖిలశ్రీ (594), వి.జ్యోత్స్న(591), ఎన్.జశ్వంత్(590), జి.హర్షవర్ధన్(590)లు సత్తాచాటారు. వీరిని స్కూల్ కరస్పాండెంట్ కూన వేణుగోపాలరావు, కార్యదర్శి కూన మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ నిర్మల అభినందించారు.

పది ఫలితాల్లో ప్రతిభ

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని బైరి సింగుపురంలో శారద విద్యానికేతన్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తాచాటారు. 26 మంది 550కు పైబడి మార్కులు సాధించారు. 51 మంది 500కు పైబడి మార్కులు సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఎం.రామ్మోహన్ తెలిపారున్నీ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

ఆకట్టుకున్న బాలతరంగ్ ఎగ్జిబిషన్

శ్రీకాకుళం రూరల్: బైరి సింగుపురంలోని క్రాంతి విద్యానికేతన్‌లో ఏర్పాటు చేసిన బాలతరంగ్ ఎగ్జిబిషన్‌ను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ఇతర రంగాల్లోనూ విద్యార్థులు ప్రతిభ చూపించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ గుండ అమ్మడు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గొండు శంకర్

వై.ఎస్.జగన్‌ను కలిసిన బల్లాడ



ఎచ్చెర్ల క్యాంపస్: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిని ఎచ్చెర్ల జెడ్పీటీసీ సభ్యురాలు బల్లాడ హేమమాలిని రెడ్డి, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరెడ్డి దంపతులు బుధవారం తాడేపల్లిలో కలిశారు. కుటుంబంలోని శుభకార్యానికి ఆహ్వానించారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని వివరించినట్లు బల్లాడ తెలిపారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

జి.సిగడాం: మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి మండల స్థాయి వైఎస్సార్‌సీపీ సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.